నేటి దినపత్రిక
17
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,9 మే 2024
1

# ఎన్నికల నిర్వహణపై ట్రైనీ ఐపిఎస్‌లకు అవగహన



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఛాంబర్‌లో 9 మంది ఐపీఎస్ అధికారులు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను గురించి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను గురించి ట్రైనింగ్ ఐపీఎస్ అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ట్రైనింగ్ అధికారులతో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు,సమీకరణ,బలగాల మోహరింపు మొదలైనవాటిని గురించి ట్రైనీలకు వివారించారు. ఎన్నికల ప్రలోభాలకు గురి చేసే ప్రాపర్టీలను స్వాధీనం చేసుకోవడం ప్రొబేషనర్లకు ఎన్నికల ప్రక్రియను గురించి అవగాహన కల్పిస్తూ ఎన్నికల అటాచ్‌మెంట్ సమయంలో, ఆఫీసర్ ట్రైనీలు ఎన్నికల బందోబస్తు పథకం, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌ల పనితీరు,ఫ్లయింగ్ స్క్వాడ్‌లు,సెర్చ్,సీజర్‌లు,ఎన్నికల ప్రచారానికి అనుమతులు మంజూరు చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో,కోమల్ మీనా,అరీబా నోమాన్, వి.సోయిలెమ్‌తాంగ్ వైపే, గరిమ,ఉత్తం,గౌరవ్ పాండే,హర్షల్ మహాజన్ రాజేష్,హర్షల్ వసుంధర మహజన్.శ్రుతి ట్రైని ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# తుది దశకు చేరుకున్న ఎన్నికల ఏర్పాట్లు



**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాలోసార్వత్రిక ఎన్నికలను ప్రశాంత,స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలింగ్ ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల సన్నద్ధత, ప్రవర్తనానియమావళి అమలుతదితరఅంశాలపై సమీక్షిం చేందుకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతిలతో సాధారణవ్యయపరిశీలకులుడా.కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ.రామన్, పోలీస్ అబ్జర్వర్ టి.శ్రీధర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 1,744 పోలింగ్ కేంద్రాల్లో ఈనెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లను వివరించారు. పోస్టల్ బ్యాలెట్ పోటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఈవిఎం కమిషనింగ్ సంబంధించిన తాజా స్థితిని వివరించారు.

ఓటరు స్లిప్పుల(ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు) పంపిణీకూడా దాదాపు పూర్తయిందన్నారు. ఎన్నికల పోలింగ్ సామాగ్రి,డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్, సెంటర్లలో ఏర్పాట్లు వివరించారు. ఈసందర్భంగా ఎన్నికల నిర్వహణ కు సంబంధించి పోలీస్ బంధోబస్తూ, శాంతభద్రతల వివరాలను జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి వివరించారు.

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 13,177 మంది

**భీమవరం,మేజర్‌న్యూస్:**ఎన్నికల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా విధులు నిర్వహించనున్న ఉద్యోగులు నేటి వరకు జిల్లాలో 13,177 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మే 6,7 తేదీలలో నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల నందు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా, నేటి నుండి మే11వరకు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకోవడం జరుగుచున్నదని తెలిపారు. మే 6,7 తేదీల్లో 12,773 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా, బుధవారం 404 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కుంటున్న వారి వద్ద ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్, ఓటర్ ఐ డి, ఆధార్ కార్డు, ఎంప్లాయ్ ఐడిలను పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సెంటర్ నందు ఓటర్లకు త్రాగునీరు, షామియానా, కుర్చీలు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగి తప్పక పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ఎన్డీఏ విజయాన్ని కాంక్షిస్తూ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు



**వీరవాసరం, మేజర్ న్యూస్ :** ఎన్ డి ఎ విజయాన్ని ఆకాంక్షిస్తూ వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిజెపి నర్సాపురం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందబాబు , టిడిపి జిల్లా అధ్యక్షులు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా

### డిఈ స్పందనతో సమస్య పరిష్కారం



టీ. నర్సాపురం మండలం కొరివి రామన్నపాలెంలో మంగళవారం వీచిన ఈదురు గాలులు, వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపుగా 24 గంటలు ప్రజలు అంధకారంలో ఉన్నారు. బుధవారం గ్రామస్తులు స్థానిక సబ్ స్టేషన్ వద్ద ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీటి సరఫరా ఆగిపోయిందని ఆందోళన నిర్వహించారు. దీనితో రామవరపుకోట ఏడి కె. శ్రీనివాసరావు డి ఈ దృష్టికి తీసుకువచ్చారు.డివిజన్ అధికారి పి.రాధాకృష్ణ స్పందించడంతో సమస్య పరిష్కారం అయిందని గ్రామస్తులు తెలిపారు.

## అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ సీపీకి ఓటు వేయండి

### ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి



**పెదవేగి,మేజర్ న్యూస్ :** బుధవారం దెందులూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి పెదవేగి మండలంలోని గార్లమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ, ఈ 5 ఏళ్ల జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.గత ప్రభుత్వాలలో 10 ఏళ్లలో జరగని అభివృద్ధి వైసిపి పాలనలో జగన్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి చెందిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అయోమయంలో పెన్షనర్లు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మే నెల పెన్షన్ అందజేయడంలో తికమక పట్టడంతో వృద్ధులకు పెన్షన్ అందగా అయోమయంలో పడ్డారు, కొందరికి బ్యాంకు ఎకౌంటు లేకపోవడంతో అటువంటి వారికి పెన్షన్లు అందగా లబోది మంటున్నారు, రాజకీయ పార్టీలు వైసిపి తెలుగుదేశం పై తెలుగుదేశం వారు వైసిపి పై విమర్శలు చేయడం తప్ప న్యాయం జరగట్లేదని చెందుతున్నారు,

# 10న గూడెంలో సీఎం జగన్ మేమంతా సిద్ధం సభ

## డిప్యూటీ సీఎం కొట్టు వెల్లడి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 10వ తేదీ శుక్రవారం తాడేపల్లిగూడెంలో పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం సభలో పాల్గొంటారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ బుధవారం వెల్లడించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శుక్రవారంమధ్యాహ్నం2గంటలకు తాడేపల్లిగూడెంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానిక పోలీస్ ఐలాండ్ సెంటర్ కు సమీపంలోని బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ సెంటర్లో సభ పాల్గొంటారని తెలియజేశారు. సభకు వచ్చే వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యకర్తలు అభీష్టం మేరకు తన విజ్ఞప్తిని స్వీకరించి తాడేపల్లిగూడెంలో ఎన్నికల ప్రచారం మేమంతా సిద్ధం సభకు రావడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి అంగీకరించడం పట్ల నియోజవర్గం పార్టీ తరపున మంత్రి కొట్టు ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, వార్డుల నుంచి వేలాదిగా తరలివచ్చి సీఎం జగన్ పాల్గొనే మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం పర్యటనకు సంబంధించి సభాస్థలి పార్కింగ్ తదితర ఏర్పాట్లు ఆయన పరిశీలించారు ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మంత్రి కొట్టు వెంట ఉన్నారు.


# ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే వైసీపీ లక్ష్యం : ఆళ్లనాని వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**మాజీఉప ముఖ్యమంత్రి, ఏలూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఆళ్ల నానికి అపూర్వ ఆదరణ లభిస్తుంది. ఓట్లను అభ్యర్థించడానికి వెళ్తున్నఆయన్ను ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 6,7,8,9 డివిజన్లకు సంబంధించి తూర్పు వీధి పిల్ హౌస్ పేట దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద, 13, 14 డివిజన్ సంబంధించి పోనంగి గ్రామంలో సమావేశాలు నిర్వహించారు. సభా ప్రాంగణాల వద్దకు రాగానే కార్పొరేటర్లు సుంకర చంద్రశేఖర్, పిల్లంగోళ్ళ శ్రీదేవి, వంకదారు ప్రవీణ్ సబ్బన్న శ్రీనివాస్, నిడికొండ అన్నపూర్ణ నరేంద్ర, దారపు అనూష తేజల ఆధ్వర్యంలోఆళ్ల నానికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, పూలవర్షం కురిపించి, మంగళ హారతులు ఇచ్చి ఆహ్వానించారు. భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఏలూరు నగరంలో ప్రశాంతమైన జీవనం కొనసాగించాలంటే ఫ్యానుగుర్తుకే రెండుఓట్లు వెయ్యాలన్నారు. దౌర్జన్యాలు, గుండాగిరి లేకుండా అక్రమాలు, అవినీతి లేకుండా పాలన చేయడమే తన ఏకైక లక్ష్యమన్నారు. కులమత రాజకీయాలకతీతంగా పేదరికమే కొలమానంగా సంక్షేమ పథకాల లబ్ది నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నఘనతముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ పేదల పక్షాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని, వారి సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అమలు కాని హామీలు ఇస్తూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న చంద్రబాబు కూటమికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఏలూరు నగర అధ్యక్షులు బొద్దాని శ్రీనివాస్, ఏపీ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, ఏఎంసి చైర్మన్ నెరుసు చిరంజీవిలు, మాజీ చైర్మన్ మంచెం మై బాబు, ఏపీ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ ఖైజర్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సిపిఐ అభ్యర్థి 'బండి'ని గెలిపించండి

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలపై పోరాడే ఏలూరు నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని గూడ్స్ షెడ్ రోడ్డు,పాండురంగ పేట,జాతీయ రహదారి,మినీ బైపాస్ రోడ్డు, రామకృష్ణాపురం,పోస్టల్ కాలనీ, జూట్ మిల్ సెంటర్, చిట్టి వలస పాకలు, పవర్ పేటతో పాటు పలు ప్రాంతాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురంలో జరిగిన ప్రచారంలో మహిళలు సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావుకు హారతి పట్టారు,సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఐ అభ్యర్థిగా తనకు కంకి కొడవలి గుర్తుపై ,ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్,సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ సిపిఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి ఉల్లింకల జయకృష్ణ, చేనేత కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్,బి. జగన్నాథం, మంచెల్ల ఇస్సాకు, బళ్ల కనకదుర్గారావు, గేదెల నాగేశ్వరరావు, ఉప్పులూరి లక్ష్మి, గొర్లి స్వాతి, పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :**మండలంలోని గొంది గ్రామంలో కూటమి ఉమ్మడి అభ్యర్థులు శ్రీనివాస్ వర్మ నాయకర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో మాజీఎమ్మెల్యేబండారు.మాధవ నాయుడు పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పట్టణం లోని 1వవార్డు లాక్‌డౌన్‌లో ఓంశాంతి బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాధవ నాయుడు ప్రారంభించారు.




## వాహన తనిఖీల్లో రూ.2 లక్షలు స్వాధీనం



**కామవరపుకోట,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా బుధవారం ఒక వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లేని 2 లక్షలు రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు చెక్ పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్ తెలిపారు. ఈ నగదు వీరిశెట్టి గూడెంకు చెందిన కారులో వెళుతున్న వ్యక్తి వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ ఏఎస్ఐ స్వామి ద్వారా ఏలూరు ట్రెజరీలో జమ చేయబడుతుందని తెలిపారు. నగదుకుసంబంధించినతగుపత్రాలను చూపించినట్లయితే నగదు సంబంధించిన వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వాహనాల తనిఖీలలో పోలీసు సిబ్బంది కే రమేష్, కే రామకృష్ణ, సూర్యరావు,షేక్ నాగూర్,ఎం నాగార్జున,వీడియో గ్రాఫర్లు వీరమల్ల మధు, సౌజన్ సాయి పాల్గొన్నారు.

## కార్పెంటర్లతో సమావేశమైన పొత్తూరి, కొవ్వలి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మొగల్తూరులో శ్రీ గౌరీ శంకర్ కార్పెంటర్ యూనియన్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలోనర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలియతిరాజా రామ్మోహన్ నాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని, ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులైన బొమ్మిడి నాయకర్, శ్రీనివాస్ వర్మలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.రాష్ట్రంఅభివృద్ధికావాలంటే,ఉద్యోగ అవకాశాలు లభించాలన్నఉమ్మడిఅభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు బూరుగుపల్లి రాఘవ, మొగల్తూరుమండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వేములదీవిలో ముదునూరి కుమారుడు,అల్లుడు ప్రచారం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని వేములదీవి వెస్ట్ గ్రామంలో "ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం"లో నరసాపురం నియోజికవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయులు ముదునూరి శ్రీకృష్ణంరాజు, అల్లుడు అడ్డూరి అనిర్విన బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో తీర ప్రాంతంలో కోట్ల రూపాయల నిధులతో ప్రసాద్ రాజు ఎంతో అభివృద్ధి చేశారని, మరింత అభివృద్ధి చేసేందుకు మరొకసారి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఎన్నడూ లేనటువంటి అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రసాద్ రాజు చేసి చూపించారని, మరెన్నో పనులు పురోగతిలో ఉండగా వాటిని పూర్తి చేసి నియోజకవర్గాన్ని మరింత తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధా కృష్ణ, మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమణి నాగరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, తిరుమని రామకృష్ణంరాజు, రాజులంక మాజీ సర్పంచ్ ముదునూరి మారాజు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటూ చర్చిలో ప్రార్థనలు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఎన్నికలు సజావుగా సక్రమంగా జరగాలంటూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని కొర్రగుంటపాలెం గ్రామంలో ఇమ్మానుయేలు చర్చిలో పాస్టర్ల సమావేశం పాస్టర్ ఉచ్చుల విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా సాగాలని,ఎన్నికలు శాంతియుతంగా మంచి ప్రభుత్వాలు రావాలని,అధికారులుకొరకు,నాయకులకొరకు,మంచి వాతావరణం ఉండాలని పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పుట్ట పీటర్ జాషువాజ్యోతి,స్వర్ణనరాజు ,ప్రసన్నరాజు,సుధాకర్,విశ్వాసులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎఎస్‌పి స్వరూప రాణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భముగా ఉద్యోగ నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ కమిషన్ వారి యొక్క ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు వారి వారి అమూల్యమైనటువంటి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియ చేసినారు.

# కీ.శే.గంధం సురేష్ స్మారక ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాల ప్రదానం

**న్యూస్:** మీడియా సిబ్బంది బాధ్యతతో పనిచేసి సామాజిక గౌరవం పొందాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ కోరారు. గంధం సురేష్ స్మారక ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాస్థాయి ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్ బుధవారం నిర్వహించిన పురస్కార ప్రదాన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిసెట్టి రంగసురేష్ అధ్యక్షత వహించారు. రంగసురేష్ మాట్లాడుతూ సుమారు దశాబ్దకాలం పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న గంధం సురేష్ చిన్నవయసులోనే కన్నుమూయడం బాధాకరమని అన్నారు. మంచి పరిశోధనాత్మక కథనాలు అందించడం ద్వారా పలు సమస్యలను వెలుగులోకి తెచ్చిన సురేష్ తోటి పాత్రికేయుల సంక్షేమానికి కూడా కృషి చేసారని గుర్తు చేశారు. గంధం సురేష్ స్మారకార్థం ఆయన జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల తోడ్పాటుతో తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు పురస్కారాలను గత సంవత్సరం ప్రవేశపెట్టామని అన్నారు. పురస్కారాలను ప్రతి ఏటా కొనసాగిస్తామని రంగ సురేష్ తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రమాదకర వృత్తులలో మీడియా ఉందని,అయితే పాత్రికేయులు అందరూ ఇష్టపడే ఈ వృత్తిలోకి వచ్చారని అన్నారు. జిల్లా స్థాయిలో ఎలక్ట్రానిక్ మీడియా ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని ఎన్.టి.వి.స్టాఫ్ రిపోర్టర్ పి. మల్లికార్జునరావుకు,



ఉత్తమ వీడియో జర్నలిస్ట్ పురస్కారాన్ని టివి 5 గౌస్ కు,తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని ఎ.బి.ఎన్. విలేఖరి పాలడుగు సతీష్‌కు ప్రదానం చేశారు. తొలుత గంధం సురేష్ చిత్రపటానికి పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.యు.డబ్ల్యు.జే. జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వి.లక్ష్మయ్య,సిటి కేబుల్ న్యూస్ ఎడిటర్ వై.ఎన్.వి. రమేష్,సీనియర్ పాత్రికేయులు బూర్గుల భాను శ్రీనివాస్,యద్దనపూడి సుబ్బారావు, మైలవరపు రవికిరణ్ ,పెద్దోజు మురళీ,పాలచర్ల రవీంద్రనాథ్, ఆకుల రామ్ ప్రసాద్ , చింతకాయల దొరబాబు,సి.హెచ్. భాను ప్రకాష్, తదితరులు మాట్లాడుతూ గంధం సురేష్ సేవలను గుర్తు చేశారు.

## 11వ వార్డులో వైఎస్ఆర్సిపి ఇంటింటి ప్రచారం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక 11వ వార్డులో వైసిపి పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరి గోపాలరావుని గెలిపించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ పలువురిని కలిసి ఓట్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాలు పదవి కాలంలో పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి చేశారని తిరిగి 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించి తిరిగి ముఖ్యమంత్రి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కోట రత్నారాజు ,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మద్దా చంద్రకళ ,గవర్నమెంట్ హాస్పిటల్ బోర్డ్ మెంబర్ చెన్ను విజయ్ ,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలపర్తి కృప నాథ్, చోటగిరి రమేష్ బాబు ,పిట్ట రాజకుమార్ ,మిడవల రాజా, ఉండ్రాజవరపు రవి ,నల్లి జయరాజు తాడి అనిల్ కుమార్ , వెల్లూరి రాజకుమార్, ప్రత్తిపాటి కుమారి , మారుమూరి సుధారాణి , తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ....



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** హెచ్ఐవి బాదిత బాలలకు స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన చుండ్రు కళ్యాణి జన్మదినం పుష్కరించుకుని ఆమె ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దాతల దాతృత్వంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు.

సంస్థ తరఫున దాత కల్యాణిని సత్కరించారు. సంస్థ కన్వీనర్ ముత్యాల రామారావు, సభ్యులు బి గంగాధర్, యం నాగకుమారి, సోమంచి శ్రీనివాస శాస్త్రి, శ్రీ వాత్సవ ప్రదీప్, గోపి, చిట్టి బుల్లెమ్మ, సంరక్షకురాలు రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# కామినేని గెలిపించండి

## కూటమి నాయకులు



**కైకలూరు, మేజర్ న్యూస్,** కామినేని భారీ మెజార్టీతో గెలిపించాలని కూటమి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కైకలూరు వెలమపేట కాలనీ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్, నాయకత్వం లో అటు కేంద్రంలోని ఇటు రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కోరుతూ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కామినేని శ్రీనివాస్ ఎన్నికల గుర్తు " కమలం " కి, ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ఓటర్లకు ఈవియమ్ ల ద్వారా అవగాహన కల్పిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,బంకపల్లి సీతమ్మ, శీలం కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి ట్రాక్టర్ లోని ఎండుగడ్డి దగ్ధం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని మల్లవరం గ్రామం ప్రధాన రహదారిలో ఎండు గడ్డి లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ కు విద్యుత్ వైర్లు తాకటంతో పెద్ద ఎత్తున మంటలు చెల రేగాయి. స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. కొంతసేపటికి అగ్నిమాపక సిబ్బంది వచ్చిఅదుపు చేశారు.ట్రాక్టర్ డ్రైవర్ సమయపాలన పాటించి మంటలు పైకి చెల్లరేగకుండా గడ్డిని కిందికి దించే ప్రయత్నం చేయటంతో ప్రమాదం తప్పింది. ప్రధాన రహదారి అంతా పొగ కమ్ముకోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన వల్ల కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.విద్యుత్ శాఖ సిబ్బంది కూడా వెంటనే విద్యుత్తు నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

## కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :మండలంలోని గొంది గ్రామం లో కూటమి ఉమ్మడి అభ్యర్థులు శ్రీనివాస్ వర్మ నాయకర్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం లో మాజీ ఎమ్మెల్యే బండారు. మాధవ నాయుడుపాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపి, జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.పట్టణం లోని 1 వ వార్డు లాక్ డౌన్ లో ఓం శాంతి బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాధవ నాయుడు ప్రారంభించారు.

## కొత్తపల్లి కుటుంబసభ్యులను ఓట్లు అభ్యర్థించిన నాయకర్ తల్లి



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ కు ఓట్లు వేయవలసిందిగా నాయకర్ తల్లి బొమ్మిడి ఝాన్సీ లక్ష్మి బుధవా రంమా జీమంత్రి కొత్తపల్లి కుటుంబీకులను అభ్యర్థిం చారు. స్థానిక 24వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, మాజీ మంత్రి సుబ్బారాయుడు తండ్రి కొత్తపల్లి భుజంగరావు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ సతీమణి శైలజలను ఓట్ల అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, జానకి రామ్‌లు తన బిడ్డ నాయకర్ గెలుపు కోసం ప్రచారంలోపాల్గొంటున్నారని,అయినప్పటికీ సాంప్రదాయంగా మిమ్ములను అభ్యర్థిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ రెడ్డి మహేష్, వలవల నానిపాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**నర్సాపురం,మేజర్ న్యూస్:** రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రుస్తుంబాద సమీపంలో జాతీయ రహదారిపై స్థానిక సెవెంత్ డే స్కూలు సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు ప్రమాదంలో మరణించినట్లురూరల్ యస్ ఐ గురవయ్య తెలిపారు. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలోనే వృద్ధురాలు మరణించినట్లు ఆయన తెలిపారు. శవాన్ని ప్రభుత్వాసుపత్రిలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు.

# వ్యాపారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన ఎన్డీఏ అభ్యర్థులు

## గెలుస్తున్న సార్ అని ప్రధానికి చెప్పాను : భూపతి రాజు



భీమవరం, మేజర్‌న్యూస్: నరసాపురం ను గెలుచుకుని రా... నీకు ఏం చేయాలో అది చేస్తాను..అనిప్రధానమంత్రిమోదీమొన్న రాజమహేంద్ర వరం సభలో హామీ ఇచ్చారని నరసాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. రెండు రోజుల క్రితం ప్రధానమంత్రి రాజమహేంద్రవరం బహిరంగ సభలో వేదికపై తాను ఆయన కు నాకు ఒక కుర్చీ గ్యాప్లో ఉన్నామని.. ఆయన నా వంక చూసి పరిస్థితి ఏంటి అని అడగ్గా, నేను గెలుస్తున్నాను సార్ అని చెప్పానని వర్మపేర్కొన్నారు.భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో బుధవారం వ్యాపారుల లతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. చాంబర్ నాయకుడు మానేపల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. వ్యాపారులతో శ్రీనివాస వర్మఇష్టాగోష్టిగామాట్లాడారు.ఒక సామాన్యుడిని అని తెలిసి..పార్లమెంటు బోర్డులో ప్రధానమంత్రి స్వయంగా తనఅభ్యర్థిత్వనికి మొగ్గుచూపారని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.ఈసీటు కోసం రూ.కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టగలిగిన స్థాయి కలిగిన నలుగురు, ఐదుగురు గట్టి ప్రయత్నం చేసినా 34 ఏళ్లుగా సిన్సియర్ కార్యకర్తగా పనిచేసినందుకుఈసీటునాకే లభించిందన్నారు.తాను హైస్కూలు దశలోనే విద్యార్థుల సంఘాలకు నాయకత్వం అన్నారు. ఇక్కడున్న వ్యాపారుల్లో కాగిత వెంకటరమణతో తాను చదివిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంటర్మీడియట్ లో కెజీఆర్ ఎల్ కాలేజీలో చదివానని, అప్పుడే విద్యార్థి నాయకుడిగా పనిచేశానని గుర్తు చేశారు. డిఎన్ఆర్ డిగ్రీ చదివినప్పుడు కూడా విద్యార్థి సంఘంలో పనిచేశానని, తరువాత 1990లోఏబీవీపీలోచెరిబిజెపిసభ్యత్వం తీసుకున్నానన్నారు. పులపర్తి రామాంజనేయులుపది సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వ్యాపారులు ఎంతో గౌరవంగా చూసుకున్నారని అన్నారు. ఎవరిని ఏనాడూవేధించలేదని,సమస్యలనుసానుకూలంగా పరిష్కరించారనిచెప్పారు.ఆయనకుమరోసారిఅవకాశం ఇస్తే వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తా అన్నారు. ఈసమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, నాయకులు ముత్యాల రత్నం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలుపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 యేళ్ల జైలు శిక్ష,రు.1,500

**ఏలూరు,మేజర్ న్యూస్:** 1వ పట్టణ పోలీసు స్టేషను పరిదిలో పుట్టుకతో 2 కాళ్ళతో నడవలేని అమాయక వికలాంగ యువతిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు అప్పనపల్లి వెంకటరమణ కు పదేళ్ళు జైలు శిక్ష,రు.1,500/-లు జరిమానా విధిస్తూ ఈరోజు (బుధవారం) ఏలూరు ఐదవ అదనపు జిల్లా కోర్టు కమ్ మహిళా కోర్టు జిల్లా న్యాయమూర్తి జి.రాజేశ్వరి తీర్పు చెప్పినట్లు ఆకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. కేసు వివరాల్లోకి వెళ్తే.2016 ఏప్రియ నెలలో ఏలూరు నగరం నేరెళ్ళ రాజు కాలనీకి చెందిన వేముల అప్పనవల్లి అనే అప్పనపల్లి వెంకటరమణ, పుట్టుకతో 2 కాళ్ళతో నడవలేని వికలాంగ యువతి ఒంటరిగా ఉండడాన్ని గమనించి ఆమె ఇంట్లోకివెళ్ళి తలుపుగెడపెట్టి, ఆమెను మంచంపై పడుకొబెట్టి అత్యంత దారుణంగా అత్యాచారానికి పాల్పడినాడు. ఆ సమయంలో తన ఇంట్లో ఎవరో మగ వ్యక్తి ఉన్నాడని ప్రక్కన నివాసం ఉండే మహిళ ఎదురుగా ఉన్న ఇంటి వద్ద ఉన్న వికలాంగురాలి తల్లికి చెప్పడంతో ఆమె వచ్చి తలుపు తట్టగా గడతీసి నిందితుడు పరారైనాడు. దానిపై ఆ అమాయక వికలాంగ యువతి తల్లి ఇచ్చిన పిర్యాదుపై అప్పటి ఏలూరు వన్ టౌన్ ఎస్.ఐ రాంబాబు కేసునమోదుచేయగా,అప్పటి ఏలూరు వన్ టౌన్ సి.ఐ రాజశేఖర్ దర్యాప్తు చేసి ఛార్జ్ షీటు కోర్టులో ఫైల్ చేసినారు. ఈ కేసులోని పిర్యాదురాలైన బాదిత యువతి తల్లి, బాధిత వికలాంగ యువతితో పాటు ఆ చుట్టుప్రక్కల గల సాక్షులను కోర్టులో ఏలూరు వన్ టౌన్ పోలీసు ప్రవేశపెట్టగా విచారించారు. కేసులో నిందితుడు వేముల అప్పనవల్లి అనే అప్పనపల్లి వెంకటరమణ పై నేరం నిరూపితం కావడంతో పదేళ్ల కఠిన కారాగార శిక్ష ,రు.1,500జరిమానా విధిస్తూ ఏలూరు ఐదవ అదనపు జిల్లా జడ్జీ,మహిళా కోర్టు న్యాయమూర్తి జి. రాజేశ్వరి తీర్పు చెప్పినారు.

కోర్టులో భాధితురాలు తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు వాదనలు వినిపించారు. ఏలూరు ఒకటవ పట్టణ పోలీసులు బి.మల్లిఖార్జునరావు,సంగయ్యలు సాక్షులను ప్రవేశపెట్టగా కోర్టు లైజన్ ఆఫీసరు రక్మదరావులు సహకరించారని 5వ అదనపు కోర్టుఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు.

# వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలి

**పెనుగొండ,మేజర్‌న్యూస్:**ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్ మోహన్రెడ్డిని మళ్లీ సీఎం చేసుకో వాలని ఆచంట వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు కోరారు. పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన తూర్పు కాపు సామాజిక వర్గం మహిళలు,యువతతో పాటు 200 కుటుంబాలు ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథ రాజుకు మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి కేవలం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలోనే సాధ్యమన్నారు. 30కి పైగా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టి కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు వస్తే రాష్ట్రాన్ని దోచుకోవడం చేయడమే కాకుండా రాష్ట్రం 30ఏళ్లు వెనక్కు వెళ్తుందన్నారు. 14ఏళ్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు గుర్తుగా ఒక్క సంక్షేమ పథకం కూడా లేదన్నారు. ఉన్న పథకాలను నిర్వీర్యం చేయడం. తనవర్గం వారికి దోచి పెట్టడమే చంద్రబాబు పాలన సాగు తుందన్నారు. గతంలో రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని చెప్పి చేయకుండా



నిలువునా మోసం చేశారన్నారు. ఇప్పుడు అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. చంద్రబాబు చెప్పేవి సూపర్‌సిక్స్ కాదని, ఆరు మోసాలని వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే రూ.2లక్షల కోట్లు అవసరమని, కాబట్టి ఒక్క హామీ కూడా అమలు చేయరన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# భట్లమగుటూరులో మేమంతా సిద్ధం

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** భట్లమగుటూరు లో బూత్ కన్వీనర్ ఈది యాకోబు సమక్షంలో మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో యాకోబు మాట్లాడుతూ అంతా పార్టీకి కట్టుబడి ఉన్నామని శ్రీరంగరాజుని గెలిపించుకోవాలని అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా ప్రచారం చేసిశారు సర్పంచ్ సుగుణమ్మ ,మాజీ సర్పంచ్ సర్వేశ్వర్ రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీను(పండు ),పార్టీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్స్ పాల్గొన్నారు.



## శ్రీవాసవిలో ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఈసెట్ పరీక్షలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** పాలిటెక్నిక్ పూర్తయిన తరువాత నేరుగా ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో ప్రవేశాలకు గాను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏపీ ఈసెట్ ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఉదయం నిర్వహించిన పరీక్షకు 251 మందికి గాను 240 మంది, సాయంత్రం నిర్వహించిన పరీక్షకు 249 మందికి 245 మంది మొత్తంగా 500 మందికి గానూ 485 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు. పరీక్షా కేంద్రం కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్స్ అడ్మిన్ కొల్లా సురేష్,టి సి ఎస్ ప్రతినిధులు పరీక్ష తీరును పర్యవే క్షించారు.

## కొట్టు నైతికంగా ఓటమిని అంగీకరించినట్టే



**పెంటపాడు, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెంనియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి కొట్టు సత్యనారాయణ నైతికంగా ఓటమిని అంగీకరించినట్టేనని జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం పెంటపాడు దర్శిపర్రు, బిల్లగుంట, బోడపాడు గ్రామాల్లో బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీలతో కలిసి తన తండ్రి బొలిశెట్టి శ్రీనివాస్ విజయం కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన తండ్రి బొలిశెట్టి శ్రీనివాస్ పేరు ఉన్న మరో బొలిశెట్టి శ్రీనివాసరావు బరిలోకి నిలిపి ఆ అభ్యర్థి ప్రచారాన్ని ఫోటో లేకుండా నెంబరు సింబల్ తో మాత్రమే ప్రచారం చేయించి కూటమి ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఓటర్లు ఎంతో తెలివిగా ఓటు వేస్తారని వారిని మభ్య పెట్టాలనే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ రౌడీ మూకలను ఆట కట్టిస్తానన్న పొలిటికల్ రౌడీ కొట్టు. మంగళవారం తన నిజస్వరూపాన్ని బయటపెట్టారనిఅన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో తాతాజీ, కిలపర్తి వెంకటరావు, ధనరాజు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.